www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 18 అక్టోబర్ 2025
5
అన్నమయ్య

పనులను వేగవంతం చేయండి

ప్రజాశక్తి-రాయచోటి

ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో క్రిటికల్ కేర్ యూనిట్ పనులను వేగవంతంగా పూర్తిచేయాలని టిడిపి నియోజకవర్గ నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నూతనంగా రూ.23.00 కోట్ల ఖర్చుతో నిర్మిస్తున్న అత్యాధునిక క్రిటికల్ కేర్ యూనిట్ పనులను పరిశీలించి, త్వరితగతిన పనులు పూర్తి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జయరాం, టిడిపి నాయకులు చెంగా ఈశ్వరయ్య, ఏరియా ఆసుపత్రి డాక్టర్లు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి

విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- నిరసనలో ఏపి విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ నాయకులు

ప్రజాశక్తి-రాయచోటి అర్బన్

విద్యుత్ కాంట్రాక్టు కార్మిక, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఎపి విద్యుత్ ట్రేడ్ యూనియన్ స్ట్రగుల్ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. విజయవాడలోని విద్యుత్ సౌధా దగ్గర చర్చలు విఫలమవంతం కావాలని వారికి మద్దతుగా ఎపి స్ట్రగుల్ కమిటీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం నగరంలోని విద్యుత్ ఎస్ఇ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజులు, యుఇఇయు డివిజన్ కార్యదర్శి ఎ.వి.రమణ, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ పాత్వక్తులు సుబ్రహ్మణ్యం రాజు, జిల్లా నేతలు ఖాదర్ బాషా, రెడ్డప్ప, యుఇఇయు జిల్లా కార్యదర్శి బి.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ కార్మికులను సంస్థలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలనేది చిరకాల కోరిక, న్యాయమైన డిమాండ్ అని పేర్కొన్నారు. డిమాండ్ పరిష్కారానికి యాజమాన్యంకు ఉన్న అడ్డంకులు ఏమిటని ప్రశ్నించారు. కార్మికులకు నేరుగా వేతనాలు చెల్లించడం వల్ల సంస్థకు రూ.192 కోట్లు మిగులుతాయని, వాటి ద్వారా వేతన వ్యత్యాసాలను సవరించ వచ్చు, పీస్ రేట్ వర్కర్లకు కనీస వేతనం చెల్లించవచ్చు, సంస్థకు కూడా ప్రయో జనమే కదా అంటూ వారు ప్రశ్నించారు. గ్రేడ్-2 జెఎల్ఎంలకు ఎపిఎస్ఇబి సర్వీస్ రెగ్యులేషన్స్ వర్తింపచేయడానికి వచ్చే ఇబ్బందులు ఏమిటని మండిపడ్డారు. పెన్షన్ బిక్ష కాదు అది కార్మిక ఉద్యోగుల హక్కు అని పేర్కొన్నారు. సంస్కరణల పేరుతో ఇష్టానుసారం జెఎల్ఎం గ్రేడ్-2లని, డేటాఎంట్రీ ఆపరేటర్లని, రకరకాల పేర్లు, రకరకాల స్కేలుల్లో యాజమాన్యం కార్మిక, ఉద్యోగుల పొట్టగొట్టే ప్రయత్నాలను మానుకోవాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సంస్థను ప్రయివేటు వారికి కట్టబెట్టేలా ఈ నెల 9వ తేదీన కేంద్రం ఇచ్చిన విద్యుత్ అమెండ్మెంట్ బిల్లును స్ట్రగుల్ కమిటీ వ్యతిరేకిస్తోందన్నారు. సంస్థను ప్రైవేటీకరణ వైపు తీసుకెళ్లడానికి జరుగుతున్న ప్రయత్నాలను వెంటనే ఆపివేయాలంటూ డిమాండ్ చేశారు. విద్యుత్ రంగంలో జరిగే చర్చలు కార్మిక, ఉద్యోగుల అనుకూలంగా లేకపోతే వారు తలపెట్టె ప్రతి కార్యక్రమంకు అండగా నిలుస్తామన్నారు. సమ్మె సమయంలో ప్రతి సబ్ స్టేషన్‌లో కొత్త వారు వచ్చి పనిచేయకుండా అడ్డుకుని కార్మికుల అండగా నిలుస్తామని చెప్పారు. కార్యక్రమంలో యూనియన్ నేతలు రామాంజనేయరెడ్డి, ఈశ్వరయ్య, గజేంద్ర వర్మ, రామానుజులు, శివయ్య, కార్మికులు పాల్గొన్నారు. **రాజంపేట :** విద్యుత్ కాంట్రాక్టు కార్మిక, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక విద్యుత్ ఇఇ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. నిరసన కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు సి.హెచ్.చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు చిట్వేలి రవికుమార్, యుఇఇయు జిల్లా కార్యదర్శి ఇ.శ్రీహరి, స్టేట్ ఆఫీస్ బ్యారర్ కిరణ్ కుమార్, యుఇఇయు డివిజన్ అధ్యక్షులు సుధాకర్, డివిజన్ కార్యదర్శి పి.బాలకృష్ణ, యూనియన్ నాయకులు సురేంద్ర, ఎరుకలరెడ్డి, నాగ బాలాజీ పాల్గొన్నారు.

రాయచోటి : విద్యుత్ భవన్ ఆవరణలో ధర్నా చేస్తున్న కార్మికులు

రాజంపేట : ధర్నా చేస్తున్న విద్యుత్ కార్మికులు, ఉద్యోగులు

నకిలీ మద్యం కేసు వేగవంతం

- నిందితులను కస్టడీకి తీసుకున్న ఎక్సైజ్ పోలీసులు
- విచారిస్తున్న అసిస్టెంట్ కమిషనర్, సిట్ అధికారి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ములకలచెరువు నకిలీ మద్యం కేసు దర్యాప్తును ఎక్సైజ్ పోలీసులు వేగవంతం చేశారు. ఈ కేసులో మూలాలను కనుక్కొని పెద్ద తలకాయిని పట్టుకునే పనిలో నిమగనమయ్యారు. ఈ మేరకు ఇప్పటికే అరెస్టై జైల్లో ఉన్న పది మంది నిందితులను కస్టడీకి కోరుతూ కోర్టుకు విన్నవించారు. కోర్టు ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక సబ్ జైల్లో ఉన్న పది మంది నిందితులు సయ్యద్ హాజీ, కుక్కల బాలరాజు, గణేషన్ మనిమారన్, అనంతన్ శ్రీనివాసన్, సూరియా వెంగదేశన్, వెంకటేషన్ సురేష్, మిథున్ దాస్, అంతదాస్, కట్టా సురేంద్రనాయుడు, నాగరాజులకు వైద్య పరీక్షలు నిర్వహించి అనంతరం బెంగళూరు రోడ్డులోని ఎక్సైజ్ స్టేషన్‌కు తరలించి కస్టడీలోకి తీసుకున్నారు. ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ బృందానికి చెందిన విజయవాడ నుంచి వచ్చిన అధికారి, ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ జోగేంద్ర విచారణ చేస్తున్నారు. పది మంది

నిందితులకు వైద్య పరీక్షలు చేస్తున్న ప్రభుత్వ ఆస్పత్రి సిబ్బంది

సబ్ జైలులో ఉన్న నిందితులను కస్టడీకి తీసుకుంటున్న ఎక్సైజ్ పోలీసులు

నిందితులను వారు ప్రశ్నిస్తున్నారు. శనివారం కూడా వారిని విచారించనున్నారు.

3న నకిలీ మద్యం గుట్టురట్టు : ములకలచెరువు కేంద్రంగా పెద్ద ఎత్తున నకిలీ మద్యం తయారు చేస్తున్నట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల ద్వారా తెలుసుకున్న ఎక్సైజ్ పోలీసులు ఈ నెల 3వ తేదీన దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో రూ.1.75 కోట్లు విలువ చేసే నకిలీ మద్యాన్ని సీజ్ చేసే, మద్యం తయారీలో ఉన్న పదిమందిని అరెస్ట్ చేశారు. విచారణలో భాగంగా నకిలీ మద్యం తయారీలో ప్రధాన నిందితుడు జనార్దన్‌రావుతో పాటు కేసులో ప్రమేయం ఉన్న కట్టారాజు, బాలరాజు, రాజేష్, గణేష్, అనంత శ్రీనివాసన్, సూర్య వెంకటేశం, మిథున్ దాస్, శ్రీనివాస్‌రావు, సురేంద్ర, నాగరాజు, బాలాజీ, రవి, దాసరపల్లి జయచంద్రారెడ్డి, అంబురాజు, సుదర్శన్, అష్రఫ్, చైతన్య, శ్రీనివాస్‌రెడ్డి, కట్టా సురేంద్ర నాయుడు ఇలా 23 మందిపై కేసులు నమోదు చేశారు. మొదటి రోజు పది మందిని అరెస్టు చేసిన పోలీసులు అనంతరం ఈ కేసులో ప్రమేయం ఉన్న ప్రధాన నిందితుడు జనార్దన్‌రావును విజయవాడలో అరెస్టు చేశారు. ఆయన అరెస్టుతో రాజకీయ ప్రకంపనలు మొదలయ్యాయి. తంబళ్లపల్లి టిడిపి మాజీ ఇన్‌ఛార్జి దాసరపల్లి జయచంద్రారెడ్డి కనుసన్నల్లోనే ఇదంతా జరిగిందని భావించిన పార్టీ అధిష్టానం అతన్ని సస్పెండ్ చేసింది. అతనితో పాటు మరో ప్రధాన నిందితుడు కట్ట సురేంద్రనాయుడిని సస్పెండ్ చేసింది. ఇప్పటివరకు 15 మంది అరెస్టు కాగా మరో ఎనిమిది మంది అరెస్టు కావాల్సి ఉంది. వీరిలో జయచంద్రారెడ్డి, అతని పిఎ రాజేష్, తదితరులు ఉన్నారు. నిందితులను రెండు రోజుల పాటు కస్టడీకి కోరిన ఎక్సైజ్ పోలీసులు, మొదటి రోజు శుక్రవారం సాయంత్రం 6 గంటల వరకు విచారణ చేసి తిరిగి సబ్ జైలుకు తరలించారు.

కలెక్టర్ నుంచి ప్రసంసాపత్రం అందుకుంటున్న డాక్టర్ శ్రీలత

ఉత్తమ డాక్టర్‌గా శ్రీలతకు పురస్కారం

ప్రజాశక్తి-పీలేరు

పీలేరుకు చెందిన డాక్టర్ కె.శ్రీలత ఉత్తమ ప్రసూతి వైద్య నిపుణురాలిగా పురస్కారాన్ని అందుకున్నారు. వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కార్యక్రమాలలో ఉత్తమ సేవలు అందించినందుకుగాను ఆమెకు ఈ అరుదైన గౌరవం దక్కింది. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా శుక్రవారం రాయచోటిలో కలెక్టర్ నిశాంత్ కుమార్ తన కార్యాలయంలో ఈ ఉత్తమ ప్రశంసాపత్రాన్ని డాక్టర్ శ్రీలతకు ప్రధానంచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ న్యాయమైన, ఆశాజనకమైన ప్రపంచంలో యువతకు కావలసిన కుటుంబాలను సృష్టించడానికి, కుటుంబ సభ్యులను బలోపేతం చేయడానికి మీరు చేసిన కృషి అభినందనీయమని ప్రశంసించారు. పీలేరు ప్రభుత్వ ప్రాంతీయ 100 పడకల ఆసుపత్రి ప్రసూతి విభాగంలో సీనియర్ ప్రసూతి వైద్య నిపుణురాలిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ శ్రీలత సేవలను గుర్తించిన ప్రభుత్వ అధికారులు ఇదివరకు కూడా అనేక ఉత్తమ అవార్డులు, ప్రశంసాపత్రాలతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి డిఐఒ డాక్టర్ ఉషశ్రీ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లక్ష్మీనరసయ్య, డిఇఎంఒ డాక్టర్ దేవశిరోమణి, సిబ్బంది హాజరయ్యారు. అనంతరం స్థానిక ఏరియా ఆసుపత్రిలో ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందుకున్న డాక్టర్ శ్రీలతను స్థానిక ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.చంద్రశేఖర్, సహ వైద్యులు, వైద్యసిబ్బంది అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీలత మాట్లాడుతూ మరోసారి తాను ఉత్తమ సీనియర్ గైనకాలజిస్టుగా ప్రశంసాపత్రం తీసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, ఈ అవార్డులు మరింతగా తన బాధ్యతలను గుర్తుచేస్తున్నాయని చెప్పారు.

కార్మికుల సమస్యలు పట్టని డిఎం

ప్రజాశక్తి - రాయచోటి టౌన్: రాయచోటి ఇన్‌ఛార్జి డిపో మేనేజర్ కార్మికుల సమస్యలను పట్టించుకోవడం లేదంటూ శుక్రవారం కార్మిక పరిషత్ ఆధ్వర్యంలో డిపో మేనేజర్ కార్యాలయం ఎదురుగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా డిపో కార్యదర్శి ఎస్.యహీయా బాషా మాట్లాడుతూ రాయచోటి డిపో మేనేజర్ కార్మిక సమస్యలను పట్టించుకోక పోగా కొత్త సమస్యలను సృష్టిస్తున్నారని తెలిపారు. సీనియర్ కండక్టర్లకు అన్యాయం జరిగేలా ప్రవేశపెట్టిన నూతన సర్వీసులను క్రమబద్ధీకరించాలని కోరారు. అక్రమ ఒడీలు రద్దుచేసి ప్రభుత్వ సిక్కులకు జీతాలు ఇవ్వాలని తెలిపారు. 2019 సర్క్యులర్ ప్రకారం అక్రమ పని ష్మెంట్లు రద్దు చేయాలని తెలిపారు. చిన్న సమస్య అయినా టీం చార్జర్లు మెరుగుపరచాలని కోరారు. వేంపల్లి రూట్‌లో పెంచిన కిలోమీటర్లు తగ్గించాలని కోరారు. నూతన చార్ట్‌లో అభ్యంతరాలు సరిచేసి కార్మికులకు వెంటనే చాట్ డ్యూటీ వేయాలని కోరారు. చిన్నపాటి కార్మికుల సమస్యలను పట్టించుకోకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కార్మిక పరిషత్ డిపో ప్రెసిడెంట్ డి.విజయ్ కుమార్, చైర్మన్ ఎ.జలీల్, ముఖ్య సలహాదారులు ఎం.రాజారావు, అదనపు కార్యదర్శి నాగరాజ, కార్మికులు సంగమయ్య, రెడ్డిబాబు, తబ్రీజ్, వనజాక్షమ్మ, కార్మికులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెరగాలి

ప్రజాశక్తి-రాయచోటి : విద్యార్థులలో శాస్త్రీయ పోకడలపై అవగాహన పెంపొందించడానికి సైన్స్ సెమినార్లు ఉపయోగపడతాయని జిల్లా ఉప విద్యాశాఖ అధికారి లంకయ్యగారి నాగయ్య పేర్కొన్నారు. పట్టణంలోని డైట్ కళాశాలలో శుక్రవారం జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సైన్స్ సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నాగయ్య మాట్లాడుతూ సెమినార్ల వలన శాస్త్రీయ భావనలను అర్థం చేసుకొని, వాటిని అన్వయించే సామర్థ్యం విద్యార్థులలో పెంపొందుతుందన్నారు. సెమినార్ ఇతివృత్తమైన క్వాంటం యుగం ప్రారంభం బలాలు,బలహీనతలు అను ఆధునిక అంశంపై విద్యార్థులు చక్కగా అవగాహన చేసుకుని సెమినార్లో వివరించారని అన్నారు. సెమినార్లు విద్యార్థులలో విమర్శనాత్మక ఆలోచనలను, కమ్యూనికేషన్ నైపుణ్యాలను పెంపొందిస్తాయన్నారు. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ మ్యూజియం, భారత ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ సహకారంతో ఆంధ్ర ప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ ఆదేశాలతో జిల్లా స్థాయి సైన్స్ సెమినార్ నిర్వహిం చామన్నారు. జిల్లాలోని వివిధ పాఠశాలల నుండి పాల్గొన్న విద్యార్థులను ప్రజెంటేషన్, వైవా, ఆప్టిట్యూడ్ టెస్ట్ ద్వారా పరీక్షించి రాష్ట్రస్థాయికి ఇద్దరు విద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. సంబేపల్లి మోడల్ స్కూల్ కు చెందిన బొజ్జ విశ్వానందరెడ్డి మొదటి స్థానంలోనూ, వాల్మీకిపురం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థిని షాహిన్ తాజ్ ద్వితీయ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని తెలిపారు. వీరు శనివారం విజయ వాడలో నిర్వహించే రాష్ట్ర స్థాయి సెమినార్లో పాల్గొంటా రన్నారు. ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్లు కరుణాకర్ రెడ్డయ్యలు న్యాయ నిర్ణేతగా వ్యవహ రించారు. కార్యక్రమంలో ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ శ్రీనివా సరాజు, డైట్ ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి, జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ దిలీప్ కుమార్, ఆప్ కాస్ట్ కోఆర్డినేటర్ రవిశంకర్ రెడ్డి, ఎన్‌జిసి కో-ఆర్డినేటర్ శివలక్ష్మి, రిసోర్స్ పర్సన్స్ రంజిత్, హేమంత్ కుమార్ పాల్గొన్నారు.

పరిశ్రమలకు త్వరితగతిన అనుమతులు

- కలెక్టర్ నిశాంత్ కుమార్

- కలెక్టర్ నిశాంత్ కుమార్

ప్రజాశక్తి-రాయచోటి

సింగిల్ డెస్క్ విధానం క్రింద జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల నుండి అందిన దరఖాస్తులకు త్వరితగతిన అనుమతులు జారీ చేయాలని కలెక్టర్ నిశాంత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా పరిశ్రమలు, ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో సింగిల్ డెస్క్ విధానం కింద గడచిన త్రైమాసికంలో అందిన దరఖాస్తుల పరిష్కారం, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ప్రోత్సాహానికి వివిధ రాయితీల మంజూరు అంశాలపై సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 45 రోజుల కాలంలో వివిధ పరిశ్రమల స్థాపనకు అనుమతులు, రెన్యువల్‌ను కోరుతూ 967 దరఖాస్తులు అందగా, సింగిల్ డెస్క్ విధానంలో వాటిలో 944 పరిశ్రమలకు అనుమతులు మంజూరు అయ్యాయని, మిగిలిన 23 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. పరిశీలనలో ఉన్న దరఖాస్తులపై నిర్దిష్ట గడువు లోపల తగిన పరిష్కారం ఇవ్వాలని, నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిచేయాలని పర్యావరణ పరిరక్షణ, ఫ్యాక్టరీల శాఖ, లీగల్ మెట్రోలజీ శాఖ అధికారులను, బ్యాంకు అధికారులకు ఆదేశించారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమల ప్రోత్సాహానికి పెట్టుబడి రాయితీ, ఉత్పాదక, సేవా రంగాల్లోని 8 యూనిట్లకు రూ.96.99 లక్షల విలువైన రాయితీల ప్రయోజనాలను కమిటీ ఆమోదం తెలిపింది. పిఎంఇజిపి, పిఎం విశ్వకర్మ పెండింగ్ దరఖాస్తులను సంబంధిత బ్యాంకులు మంజూరు నివేదికలు వారం లోపల అందేలా చూడాలని ఆదేశించారు. సమావేశంలో నూతన పారిశ్రామిక విధానాల అమలు విధివిధానాలను వివరించిన జనరల్ మేనేజర్, పరిశ్రమల స్థాపనకు సహకరించవలసిందిగా అన్ని పరిశ్రమల ప్రతినిధులను కోరారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ కె. కృష్ణకిశోర్, డిఆర్‌డిఎ పీడీ నాగేశ్వరరావు, రాయచోటి మున్సిపల్ కమిషనర్ రవి, ఎపిఐఐసి జడ్ఎం రమణమూర్తి, జిల్లా రవాణా శాఖ అధికారి, విద్యుత్ శాఖ అధికారి, డయా ఇండస్ట్రియల్ అసోసియేషన్ ప్రతినిధి రాజశేఖర్, టేక్కి అసోసియేషన్ ప్రతినిధి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ నిశాంత్‌కుమార్

రామ్మూర్తి నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, డిఆర్‌డిఎ ఇతర పరిశ్రమల అసోసియేషన్ ప్రతి నిధులు పాల్గొన్నారు.

దీపావళిని ఆనందంగా జరుపుకోవాలి : ప్రజలందరూ దీపావళి పండుగను ఆనందంగా, సురక్షితంగా జరుపుకోవడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో దీపావళి పండుగను పురస్కరించుకుని బాణసంచా స్టాళ్ల అనుమతులు, భద్రతా చర్యలు, నిబంధనల పాటింపు తదితర అంశాలపై అన్ని మండలాల తహశీల్దార్లు, పోలీసు, అగ్నిమాపక శాఖ విద్యుత్ శాఖ తదితర అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అగ్నిమాపక ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వన్‌మ్యాన్ కమిటీ ఇచ్చిన సూచనలు అన్నింటిని టపాసులు అమ్మే షాపుల యాజమాన్యం వారు పాటించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనలు, అన్ని రకాల భద్రత చర్యలను తప్పక పాటిస్తూ సంప్రదాయ పండుగను సంతోషంగా నిర్వహించుకునేలా రెవెన్యూ, పోలీసు, అగ్నిమాపక, విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో అడిషనల్ ఎస్‌పి వెంకటాద్రి, డిఆర్ఒ మధుసూదనరావు, అగ్గిమాపక శాఖ అధికారి అనిల్ కుమార్, విద్యుత్ శాఖ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి, మ్యాజిస్టీరియల్ సెక్షన్ సూపరింటెండెంట్ భీమేశ్వరరావు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

- ఎస్‌పి ధీరజ్ కునుబిల్లి

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

దీపావళి పండగ సందర్భంగా బాణాసంచా విక్రయాలు, నిల్వలపై నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్‌పి ధీరజ్ కునుబిల్లి హెచ్చరించారు. శుక్రవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ దీపావళి పండగను సురక్షితంగా జరుపుకు నేందుకు వీలుగా జిల్లాలో బాణసంచా విక్రయాలు నిల్వలపై కచ్చితంగా నిబంధనలు పాటించాలని తెలిపారు. నిబంధనలను పాటించని వారిపై పేలుడు పదార్థాల చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అవాంఛనీయ ఘటనలు నివారించేందుకు తక్షణమే ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బాణసంచా తయారీ, నిలువ, దుకా ణాలు గోడౌన్‌ల సంబంధిత ప్రభుత్వ శాఖల అనుమతి తప్పని సరిగా తీసుకోవాలని ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించాలని వీటిపై అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. బాణసంచా విక్రయదారులు జన నివాసాలు, విద్యా సంస్థలు వైద్య శాలలు దూరంగా సురక్షిత ప్రదేశాలలో జరపాలని దుకాణాల మధ్య కనీస దూరం పాటించడం తప్పనిసరిని తెలిపారు. దుకాణదారులు అగ్ని నిరోధక సిలిండర్లు, బకెట్లలో పొడి ఇసుక, నీరు అందుబాటులో ఉంచుకోవాలని బాణాసంచా ఉన్న ప్రదేశాలలో సిగరెట్లు తాగడం మండే స్వభావం ఉన్న వస్తువులను అనుమతించరాదని తెలిపారు. 18 సంవత్సరాల లోపు పిల్లలను బాణసంచా విక్రయాలు తయారీ పనుల్లో ఉంచుకోకూడదని సూచించారు. ప్రజలు బాణసంచా కాల్చేటప్పుడు పెద్దవారి సమక్షంలో జాగ్రత్త వహించాలని గడ్డివాములు, పశువులు, పాకలు, పెట్రోల్ బంకులు దగ్గర బాణాసంచాలు కాల్చకూడదని సూచించారు. బాణసంచా అక్రమ విక్రయాలు లేదా నిల్వలకు సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే డయల్ 100 లేదా 112 నెంబర్లకు కాల్ చేసి తెలియజేయాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ప్రజలందరూ నియమ నిబంధనలు పాటించి ప్రమాదరహిత దీపావళి జరుపుకోవాలని ప్రజలకు సూచించారు.

మాట్లాడుతున్న ఎస్‌పి ధీరజ్ కునుబిల్లి

స్టాక్ మార్కెట్‌పై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-మదనపల్లె

మదనపల్లెకు సమీపంలోని మిట్స్ డీమ్డ్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ విభాగం వారు కోటక్ సెక్యూరిటీస్ వారి సహకారంతో యువ పౌరుల ఆర్థిక విద్య, సెక్యూరిటీస్ మార్కెట్ అనే అంశాలపై రెండు రోజుల పాటు వర్క్‌షాప్‌ను నిర్వహించారని వైస్ ఛాన్సలర్ డాక్టర్ యువరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముంబైకు చెందిన డాక్టర్ బి.నాగార్జున, సెక్యూరిటీస్ మార్కెట్ ట్రైనర్ హాజరై ముఖ్యో పన్యాసం అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగార్జున మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆర్థిక అవగాహన పెంపొందించడం, అలాగే సెక్యూరిటీస్ మార్కెట్ (పెట్టుబడి మార్కెట్)పై అవగాహన కల్పించడం ఈ వర్క్‌షాప్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. స్టాక్ మార్కెట్, బాండ్లు, మ్యూచువల్ ఫండ్స్, షేర్లు వంటి పెట్టుబడి సాధనాలపై వివరించారు. మార్కెట్‌లో పెట్టుబడులు చేయడానికి ముందు తీసుకోవలసిన జాగ్రత్తలు, రిస్క్ మేనేజ్‌మెంట్, నియంత్రణ సంస్థలైన ఎస్ఇబి, ఎన్ఎస్ఇ సంస్థల పాత్రపై విశదీకరించారు. యువత ఆర్థిక నిర్ణయాలు తీసుకునే సమయంలో అవగాహనతో వ్యవహరించడం ద్వారా భవిష్యత్తులో ఆర్థిక స్థిరత్వాన్ని సాధించవచ్చని సూచించారు. సెక్యూరిటీస్ మార్కెట్ దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ రంగంపై అవగాహన కలిగిన యువత దేశాభివృద్ధికి దోహదపడగలరని డాక్టర్ నాగార్జున పేర్కొన్నారు. కార్యక్రమంలో డీన్, స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ డాక్టర్ భాను శ్రీరెడ్డి, కో-ఆర్డినేటర్ డాక్టర్ ఇ.జ్ఞానప్రసూన, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నాగార్జున

రీసెర్చ్ సెంటర్లను సద్వినియోగం చేసుకోండి : డిపిఎం

ప్రజాశక్తి-రాయచోటి అర్బన్

ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రాలు (బయో రీసెర్చ్ సెంటర్లు)ను రైతులు సద్వి నియోగం చేసుకోవాలని ప్రకృతి వ్యవసాయం డిపిఎం వెంకట మోహన్ పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లాలోని పల్లె గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీవినాయక ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రంను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వ్యవసాయ వనరుల కేంద్రం ద్వారా రైతులకు అన్ని రకాల ప్రకృతి వ్యవసాయ ఇన్ ఇన్పుట్స్, వనరులు అందు బాటులో ఉంటాయన్నారు. పంట రక్షణ, తెగుళ్ళ నివారణకు అవసరమైన కషాయాలు, ద్రావణాలు, లింగ ఆకర్షణ బుట్టలు, పసుపు, తెలుపు అట్టలు వంటి సేంద్రియ సాధనాలు ఉంటాయన్నారు. కిచెన్ గార్డెన్‌కు అవసర మైన విత్తనాలు ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో తయారైన ఉత్పత్తులు ద్రవ జీవామృతం, బీజామృతం మొదలైనవి అందుబాటులో ఉంటాయన్నారు. రైతులు ఈ వనరులను సద్వినియో గం చేసుకొని ప్రకృతి స్నేహ పూర్వక వ్యవసాయం చేయాలంటూ సూచించారు. రైతాంగం సీజన్‌కు అనుగుణంగా పంటలు మార్పిడి పద్ధతుల నుసరించి పంటలతో ఆదాయం పొందేలా వ్యవసాయ ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. వర్షా కాలంలో తోటలలో, నీటి ఆదారిత పంటలతో కలిపి అంతర్ పంటలు సాగు చేయడం ద్వారా నేల సారాన్ని పెంచి స్థిరమైన ఆదాయాన్ని పొందవ చ్చును అంటూ వివరించారు. ఎడిఎం రమణరావు మాట్లాడుతూ వ్యవసాయం కొనసాగిస్తే నేను సారాన్ని కాపాడి దీర్ఘకాల ఆరోగ్యాన్ని పొందగలరన్నారు. ఎపిసి కృష్ణమూర్తి మాట్లాడుతూ కిచెన్ గార్డెన్స్, సూర్య మండలం, ఎటిఎం మోడల్స్ వంటి వినూత్న నమూనాలు రైతుల ఆదాయ మార్గాలను విస్తరించడంలో ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో పాటు రైతులు పాల్గొన్నారు.



బయో రీసెర్చ్ సెంటర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న అధికారులు

మాజీ మున్సిపల్ చైర్మన్‌పై ఆరోపణలు అవాస్తవం : ఆర్‌జె

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లె మాజీ మున్సిపల్ చైర్మన్ కొడవలి శివప్రసాద్‌పై వస్తున్న ఆరోపణలు అవాస్తవమని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మదనపల్లి జిల్లా ప్రకటన రాబోతున్న నేపథ్యంలో భూముల విలువ అమాంతం పెరిగిపోవడంతో కబ్జాదారుల కన్ను ఖాళీ భూములపై పడిందన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ కొడవలి శివప్రసాద్‌కు చిప్పిలి గ్రామ పరిధిలోని సురభి కాలనీ వద్ద సర్వే నెంబర్ 215/6లో భూమి ఉందన్నారు. పట్టా భూమి యజమాని అయిన కోటకొండ మోహన్ మురళి అలియాస్ జిలేబి మోహన్ అనే వ్యక్తి కొడవలి శివప్రసాద్‌కు చెందిన భూమిని కొంతమేర ఆక్రమించడమే కాకుండా కొడవలి శివప్రసాద్ తనను చంపేస్తానంటూ బెదిరిస్తున్నాడని అటు పోలీసులను, ఇటు మీడియాను తప్పుదోవ పట్టించాడన్నారు. ఈ విషయంపై టిడిపి నాయకులు డిఎస్‌పి మహేంద్రను కలువగా సదరు సర్వే నెంబరును పరిశీలించి వాస్తవాలను గుర్తించాలని రెవెన్యూ వారిని ఆదేశించారన్నారు. దీంతో పంచాయతీ సర్వేయర్ సదరు భూమిని సర్వే చేయగా జిలేబి మోహన్ అనే వ్యక్తి కొడవలి శివప్రసాద్ భూమిని కొంతమేర ఆక్రమించినట్లు గుర్తించి, నివేదికను డిఎస్పికి అందజేశారన్నారు. దీంతో తాలూకా పోలీసులు కోటకొండ మోహన్ మురళిపై కేసు నమోదు చేశారన్నారు. కొంతమంది కొడవలి శివప్రసాద్‌పై అసత్య ఆరోపణలు చేయడం తగదన్నారు. టిడిపి అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలను సహించదన్నారు. అలాంటి వాటికి పాల్పడితే సొంత పార్టీ వారినైనా ఉపేక్షించే ప్రసక్తే ఉండదన్నారు. సమావేశంలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నరసింహారెడ్డి, జనార్ధన్‌రెడ్డి, చిన్నం రాజశేఖర్, శ్రీనివాసులు, నరసింహులు, పిల్లి రవి, శివకృష్ణ, వెంకటరమణ, వేణు గోపాల్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పిస్తున్న సిఐ

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి - బి.కొత్తకోట

విద్యార్థులు మాదక ద్రవ్యాలకు, ర్యాగింగులకు దూరంగా ఉండాలని సిఐ గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సుంకు జూనియర్ కళాశాలలో యాంటీ డ్రగ్స్, సైబర్ క్రైమ్, మైనర్ డ్రైవింగ్, శక్తి యాప్ గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లా డు తూ విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి వెళ్లకూడదని, వాటికి బానిసైతే భవిష్యత్తు అంధ కారం లోకి వెళ్తుందన్నారు. ప్రస్తుతం సైబర్ నేరాలు అధికమైపోయాయని,వాటి పట్ల అప్ర మత్తంగా ఉండాలన్నారు. ఒటిపిల పేరుతో ఖాతాలలో నగదు మాయం చేస్తారన్నారు. మత్తు పదార్థాలు, ర్యాగింగ్ వంటివి మీ పరిసరాలలో ఎక్కడైనా జరిగితే పోలీసుల దృష్టికి తీసుకు రావాలని సూచించారు. కార్యక్రమంలో సుంకు కాలేజ్ ప్రిన్సిపల్ మంజునాథ్, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న సూపర్‌వైజర్లు

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

ప్రజాశక్తి-గాలివీడు

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ఐసిడిఎస్ సూపర్ వైజర్లు పేర్కొన్నారు. మండలంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, కస్తూరిబా బాలికల పాఠశాల, పభుత్వ పాఠశాలలో అంతర్జాతీయ బాలిక దినోత్సవాన్ని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సోనీ, శారద, శివసుబ్బమ్మ ఆధ్వర్యంలో నిర్వహిం చారు.ఈ సందర్భంగా సూపర్ వైజర్ సోనీ మాట్లాడుతూ బాలల చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, చిన్న వయసులోనే వివాహం చేయడం వల్ల వారు శారీరకంగా, మానసికంగా కృంగి పోయి జీవితాలు దుర్భరమవుతాయని అన్నారు. ఆడపిల్లలను చక్కగా చదివించి 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే వివాహం చేయాలని సూచించారు. 18 ఏళ్లలోపు బాలికలకు వివాహం చేస్తే చట్టపరంగా శిక్షార్హులవు తారని చెప్పారు. ఆడపిల్లలకి చైల్డ్ హెల్ప్ లైన్, వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహారం, గుడ్‌టచ్ బ్యాడ్‌టచ్ గురి ంచి వివరించి చెప్పారు. అనంతరం బాలికలకు ఎస్సే రైటింగ్, స్పీచ్ తదితర వాటిపై పోటీ పరీక్షలు, ఆటల పోటీలు నిర్వహించి, గెలుపొందిన విద్యా ర్థు లకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్య కర్త లు ఓబులమ్మ, ఇరగమ్మ, వెంకటరత్నమ్మ, నాగరత్న, బాలికలు పాల్గొన్నారు.

రైతులకు ఉచిత మందులు అందిస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

ఉచిత పశు వైద్య శిబిరం

ప్రజాశక్తి-పీలేరు:పీలేరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని లయన్స్ క్లబ్ అధ్యక్షులు బిఆర్ నాగబాలాజీ తెలిపారు. శుక్రవారం పీలేరు మండలం, కావలిపల్లి పంచా యతీ, మద్దెలచెరువుపాలెంలో ఈ ఉచిత పశు వైద్య శిబిరము నిర్వహించడం జరిగింది. శిబిరానికి రైతులు తీసుకువచ్చిన సుమారు 70 పశువులకు డాక్టర్ మునిచంద్రా రెడ్డి, సిబ్బంది వైద్య చికిత్సలు అందించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మాజీ డిస్ట్రిక్ గవర్నర్ డాక్టర్ టివిఎస్.ఆర్‌కెవి. ప్రసాద్ అందిం చిన ఇతోధిక సాయంతో పశువుల కోసం మందులు, మినరల్, మిక్చర్ వంటివి రైతులకు అందించారు. ఈ వైద్య శిబిరములో పీలేరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు బిఆర్ నాగ బాలాజి, పూర్వ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, సురేంద్ర నాథరెడ్డి, శశిధర్ రెడ్డి, సత్యంరెడ్డి, సంబ్రమణ్యం, పామిడి మహేష్ మనోజ్, రెడ్డిరవి పాల్గొన్నారు.

నిబంధన ప్రకారం దుకాణాల ఏర్పాటు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్ : దీపావళి పండుగ సందర్భంగా దుకాణాలను నిబంధన ప్రకారం ఏర్పాటు చేసుకోవాలని పులివెందుల ఆర్‌డిఒ చిన్నయ్య అన్నారు. శుక్రవారం పట్టణంలోని దుకాణాలు ఏర్పాటుకు లక్కీ డ్రిప్ ద్వారా కేటాయించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ పట్టణంలో దుకాణాలు ఏర్పాటు చేసుకోవడానికి 28 దరఖాస్తులు వచ్చాయని, వారికి రూమ్ నెంబర్లు కేటాయించామని తెలిపారు. విధి విధానాలకు లోబడి టపాసులను విక్రయిం చాలని ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి దుకాణదారుడూ జిఎస్టిఇ చెల్లించాలని లేకపోతే దుకాణదారులకు అనుమతి ఇవ్వమన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, టపాసుల దుకాణదారులు పాల్గొన్నారు.

దంత వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-చాపాడు : భద్రిపల్లె గ్రామ సచివాలయంలో శుక్రవారం నిర్వహించిన దంత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. వైద్య శిబిరాన్ని టిడిపి నాయకులు గుత్తి వీర నారాయణ యాదవ్ ప్రారంభించారు. కడప రిమ్స్ దంత వైద్యాధికారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో దంత పరీక్షలు నిర్వహిం చారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ దంతాల సంరక్షణ కోసం జాగ్రత్తలు పాటించా లన్నారు. కార్యక్ర మంలో సాయి స్రవంతి, రూపా, జ్యోష్ణ, నవీన పాల్గొన్నారు.

తెలుగు భాష అమలుకు చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

యోగివేమన విశ్వవిద్యాలయంలో తెలుగు భాష సంపూర్ణంగా అమలుకు చర్యలు తీసుకోవాలని, తెలుగు తల్లి విగ్రం ఏర్పాటు చేయాలని మొల్ల సాహితీ పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు గానుగపెంట హనుమంతరావు విశ్వవిద్యాలయ విసి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్‌ను కలసి కోరారు. తెలుగు భాషకు పుట్టినిల్లయిన కడప జిల్లాలో తొలి తెలుగుశాసనం లభించిందని, అయ్యలరాజు రామభద్రుడు. అష్టదిగ్గజ కవులు, వేమన, అల్లసాని పెద్దన, రామరాజభూషనుడు, అయ్యల రాజు రామభద్రుడు, కవయిత్రి మొల్ల ఈ జిల్లాలో జన్మించినవారేనని వివ రించారు. విశ్వవి ద్యాలయంలో సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. వైవీయూలో మొల్ల జయంతి కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వ హిస్తున్నందుకు కృతజ్ఞ తలు తెలుపుతూ ఆ కార్యక్రమాన్ని నిరంతరం కొనసా గించాలని కోరారు.

పాస్‌పోర్ట్ పోయినది

అన్నమయ్య జిల్లా, గాలివీడు మండలం వెంకటాపురం పందికుంట ప్రాంతానికి చెందిన మిట్టపల్లి అమర్నాథ్ రెడ్డి, తండ్రి యం.రెడ్డప్ప రెడ్డికు చెందిన **M7409482** నెంబరు గల పాస్పోర్ట్ 16/03/2015, హైదరాబాద్ వారిచే జరిచేయబడిన పాస్పోర్ట్ పోయినది. నేను ఇల్లు మారుతున్న సమయం లో నా వరిజినల్ పాస్‌పోర్ట్ పోగొట్టుకున్నాను దొరికిన చో తెలపగలరు. **మిట్టపల్లి అమర్నాథ్ రెడ్డి, తండ్రి యం. రెడ్డప్ప రెడ్డి, ఇంటి నెంబర్ 14/547, వెంకటాపురం పందికుంట గ్రామం, గాలివీడు మండలం అన్నమయ్య జిల్లా. సెల్ 6302181396**

సిజెఐపై దాడి దేశ చరిత్రలో దుర్దినం : ఎంఆర్‌పిఎస్

ప్రజాశక్తి-రాజంపేట

దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పై దాడి హేయమైన చర్య అని ఎంఆర్‌పిఎస్ జాతీయ నాయకులు వెలగచర్ల శివయ్య అన్నారు. న్యాయమూర్తి పై దాడిని ఖండిస్తూ శుక్రవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి ఆధ్వర్యంలో నల్ల జెండాలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా శివయ్య మాట్లాడుతూ ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా మండల కార్యాలయాల వద్ద నిరసన తెలపడం జరుగుతోందని తెలిపారు. గవాయ్‌పై దాడి న్యాయ వ్యవస్థ పైనే దాడిగా గుర్తించాలన్నారు. దాడికి పాల్పడిన రాజేష్‌కిషోర్‌పై సుమోటోగా కేసు నమోదు చేసి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంఎస్‌పి రాష్ట్ర నాయకులు మదనపల్లి పెంచలయ్య వడ్డెర, చేమూరి వెంకటేష్, ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు సుబ్బయ్య, ఎంఎస్‌పి మండల అధ్యక్షులు శ్రీహరి వడ్డెర, మాత నారాయణ, కార్యదర్శి ఈశ్వరయ్య, పాల్గొన్నారు.**బి.కొత్తకోట :** ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి నాయకులు తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ ఘటనపై కేంద్ర ప్రభుత్వం స్పందించి దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి నాయ కులు భవాని వెంకటేష్, ఎంఎ స్‌పి మండల ఇన్‌ఛార్జి చౌడప్ప, రమణ, రాముడు, మాజీ మండల అధ్య క్షులు రఘు, ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు హరి, వేణు, డి.గంగులప్ప, నరసింహులు, రాము డు పాల్గొ న్నారు. **కలకడ:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయిపై జరిగిన దాడిని నిరసిస్తూ ఎంఆర్‌పిఎస్ కలకడ మండల అధ్యక్షులు హరినాథ్, ఎంఎస్‌పి మండల నాయ కులు వర్ల రెడ్డయ్య ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. నిరసన అనంతరం తాసిల్దార్ కు వినతిపత్రం అందజేసి అక్కడ నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి పీలేరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి గండికోట వెంకటేష్, కో-ఇన్‌ఛార్జి ముదివేడు శ్రీనివాసులు, రాచపల్లి వెంకటరమణ, మురళి, జానీ, కార్యదర్శి రవీంద్ర, జివి.రమణ పాల్గొన్నారు. **తంబళ్లపల్లి :** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయిపై దాడి యత్నాన్ని నిరసిస్తూ తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఎంఆర్‌పిఎస్ నాయకులు నిరసనలు తెలిపారు. సిజెఐపైనే దాడికి యత్నించడం హేయమైన చర్యని ఎంఆర్‌పిఎస్ నియోజకవర్గ కన్వీనర్లు మల్లికార్జున, గంగాధర్ అన్నారు. దాడికి యత్నించిన న్యాయవాదిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.నిరసనలో ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి నాయకులు పాల్గొన్నారు.**పీలేరు:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయిపై జరిగిన దాడి అమానుషమని ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి పీలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి గండికోట వెంకటేష్ తెలిపారు. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ పీలేరు మండల అధ్యక్షులు గండికోట రెడ్డి కుమార్, ఎంఎస్పి పీలేరు మండల అధ్యక్షులు ఇంగ్లే బాలసుబ్రమణ్యం, విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు మచ్చ వెంకటేష్ ఆధ్వర్యంలో ఎంఆర్పిఎస్, ఎంఎస్పి, విహెచ్‌ఎస్ నాయకులతో కలిసి పీలేరు మండల తహశీల్దారు కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఎంఎస్‌పి సీనియర్ నాయకులు రాచపల్లి వెంకటరమణ, దండు వెంకటరమణ, మురళి, ఎంఎస్పీ పీలేరు మండలం ఉపాధ్యక్షులు జానీ, కార్యదర్శి రవీంద్ర, ఎంఆర్‌పిఎస్ యూత్ ప్రెసిడెంట్ చరణ్ కుమార్, అన్నవరం, పవన్, నరేష్, కుమార్, కళ్యాణ్,రాము, ప్రసాద్, మల్లీ, మధు ,బాబు, పెద్దోడు, మహిళలు కుమారి, సరోజ పాల్గొన్నారు.

కలకడ : నిరసన తెలుపుతున్న ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి నాయకులు

పేద విద్యార్థుల హక్కులకు పునాదులు కోటి సంతకాలు

ప్రజాశక్తి-రామాపురం

కోటి సంతకాలు సేకరణ పేద వైద్య విద్యార్థులు, ప్రజల ఆరోగ్య హక్కులకు పునా దులు లాంటివని వైసిపి ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. కోటి సంతకాల సేకరణలో భాగంగా మండలంలో రెండో రోజు సరస్వతిపల్లి , నల్లగుట్టపల్లి, సుద్దమల గ్రామాలలో శు క్రవారం రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. సంద ర్భంగా మాట్లా డు తూ ఆరోగ్యాన్ని విలాసంగా కాకుండా హక్కుగా భావించి పేద విద్యా ర్థులకు వైద్య విద్యను అందించాలనే సంకల్పంతో మాజీ సిఎం వై.ఎస్.జగన్ 17 ప్రభుత్వ మెడికల్ కళా శాలను స్థాప నకు పునాదులు వేశారని చెప్పారు. కూటమి ప్రభుత్వం ప్రభుత్వ కళాశాలను ప్రయి వేటు పరం చేయడానికి పూను కున్నదని ఆ ప్రయత్నాలను అడ్డుకునేందుకు కోటి సంతకాల ఉద్య మం చేపట్టి గవర్నర్‌కు సమర్పి స్తామన్నారు. నియోజవర్గంలోని గ్రామాల వారిగా రచ్చ బండ నిర్వ హిస్తూ ప్రజల నుంచి సంతకాల సేకరించడం జరుగు తుందన్నారు పేద ప్రజల ఆరోగ్యం కోసం వైయస్ రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకాన్ని కూటమి ప్రభుత్వం రూ. 27వేల కోట్లు బకాయిలు చెల్లించ కపోవడంతో నెట్‌వర్క్ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ సేవలను నిలిచి వేసి పథకాన్ని నిర్వీర్యం చేసింద న్నారు. ఆరోగ్యశ్రీ పథకం నిలిచి పోవడంతోపేద ప్రజలు సరైన వైద్యం అందక తీవ్ర ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. కార్యక్ర మంలో మండల కన్వీనర్ గడికోట జనార్దన్‌రెడ్డి, జడ్‌పిటిసి మాసన వెంకటరమణ, మండల వైస్ ప్రెసిడెంట్ రవిశం కర్‌రెడ్డి, సర్పంచులు నాగభూ షణ్‌రెడ్డి, వెంకట్ రెడ్డి, రామాంజులు లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విశ్వనాధ్‌రెడ్డి, వడ్డెర కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఆంజనేయులు, వైసిపి యువజన విభాగం కార్యదర్శి సూరం వెంకటసుబ్బారెడ్డి, ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

సంతకాలు సేకరిస్తున్న శ్రీకాంత్‌రెడ్డి

నిబంధనల మేరకే టపాసుల విక్రయాలు

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

మండలంలో టపాసుల విక్రయ స్థలాన్ని శుక్రవారం స్థానిక తహశీల్దార్ తపస్విని, ఎంపిడిఒ రమేష్‌బాబు, ఎస్ఐ తిప్పేస్వామి, విద్యుత్‌శాఖ అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టపాసాల విక్రయ దుకాణాలను ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు నిర్వహించాలన్నారు. దుకాణాల వద్ద అగ్ని ప్రమాదాలు సంభవించకుండా ముందస్తుగా చర్యలు చేపట్టాలని సూచించారు. మండలంలో రమేష్ బాబు, అమరేష్‌బాబు మాత్రమే టపాసుల విక్రయ దుకాణాల నిర్వహణ లైసెన్సుల కొరకు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా దుకాణాలను నిర్వహించడానికి దుకా ణదారులు చర్యలు చేపడితేనే లైసెన్సులను పునరుద్ధరిస్తామని తెలిపారు. ప్రస్తుతం దుకాణాలు ఏర్పాటు చేయడానికి పరిశీలించిన స్థలం అనువుగా ఉందని పేర్కొన్నారు. దుకాణాల వద్ద నీరు, ఇసుక, కార్బన్‌డైయాక్సైడ్ సిలిండర్ అందుబాటులో ఉండాలన్నారు. టపాసుల వినియోగంపై జాగ్రత్తలతో కూడిన సూచిక బోర్డు ను ఏర్పాటు చేయాలన్నారు. టపాసాలను అధిక ధరలకు విక్రయిం చవద్దని, సామాన్య ప్రజలు కూడా సంతోషంగా పండు గను జరుపుకునేలా టపాసాల ధరలు అందుబాటులో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్ఐ రమేష్, ఎస్ఇ విమల,పంచాయితీ కార్యదర్శి నాగరాజు, విఆర్ఒ పాల్గొన్నారు.

టపాసుల విక్రయ స్థలాన్ని పరిశీలిస్తున్న తహశీల్దార్, ఎంపిడిఒ, ఎస్ఐ

మహోన్నత పాలకుడు శ్రీకృష్ణ దేవరాయలు

శ్రీకృష్ణదేవరాయులు విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న జనసేన నాయకులు

ప్రజాశక్తి-రాజంపేట

శ్రీకృష్ణదేవరాయలు మహోన్నత పాలకుడని, నేటి రాజకీయ నేతలకు ఆదర్శప్రాయుడని జనసేన నాయకులు యల్లటూరు శివరామరాజు పేర్కొన్నారు. జనసేన పార్టీ కార్యా లయం, యల్లటూరు భవన్, పాత బస్టాం డ్ కూడలిలో శుక్రవారం శ్రీకృష్ణదేవరాయలు వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ ఇన్‌ఛార్జి యల్లటూరు శ్రీనివాసరాజు సూచనల మేరకు ఆయన సోదరుడు శివరా మరాజు జనసేన నాయకులు, కూటమి శ్రేణులతో కలిసి శ్రీకృష్ణ దేవరాయల విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కెఆర్ గ్రూప్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్ర మంలో పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా యల్లటూరు శివరామరాజు మాట్లాడుతూ దేశభాష లందు తెలుగు లెస్స అని తెలుగు భాష మాధుర్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత శ్రీకృష్ణ దేవరాయలకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సమె ్మట శివప్రసాద్, పట్టణ అధ్యక్షులు మావిళ్ళ రవి, విశ్రాంత పోలీసు అధికారి పూల లక్ష్మీనరసయ్య, పి.వి.ఆర్ కుమార్,పెడకాల సుధాకర్, లక్ష్మీపతి, గాజుల కులాయప్ప, జనసైనికులు పాల్గొన్నారు.

జిఎస్‌టి తగ్గింపుతో పేదలకు లబ్ధి : కలెక్టర్

అన్నమయ్య షాఫింగ్ ఫెస్టివల్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ నిశాంత్‌కుమార్

ప్రజాశక్తి-రాయచోటి

సూపర్ జిఎస్‌టి సూపర్ సేవింగ్స్‌తో పేదలకు లబ్ధి చేకూరు తుందని కలెక్టర్ నిశాంత్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో అన్నమయ్య షాపింగ్ ఫెస్టివల్‌ను టిడిపి నాయ కులు మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు సూపర్ జిఎస్‌టి సూపర్ సేవింగ్స్‌పై ఏర్పాటు చేసిన షాపింగ్ స్టాళ్లు, ఫుడ్ కోర్టులను సందర్శించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సూపర్ జిఎస్‌టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని నెలరోజుల పాటు ప్రతిష్టాత్మకంగా నిర్వహించిందని పేర్కొన్నారు. జిఎస్‌టి తగ్గింపు వల్ల రూ. 8వేల కోట్లు ఆదాయాన్ని కోల్పోతున్నప్పటికీ ప్రజల సంక్షేమం దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి అంగీకరిం చిందన్నారు. రాయచోటిలో వాణిజ్య పన్నుల శాఖ, డిఆర్‌డిఎ తదితర శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నమయ్య షాపింగ్ ఫెస్టివల్ ను ప్రజలందరూ సందర్శించి జిఎస్‌టి తగ్గింపు వల్ల చేకూరుతున్న లబ్ధిపై అవగాహన పెంచుకొని వస్తువుల, సేవల వినియో గాన్ని పెంచుకోవాలన్నారు. లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా ప్రజలందరూ అన్నమయ్య షాపింగ్ ఫెస్టివల్ కు విచ్చేసి జిఎస్టి తగ్గింపు పై అవగాహన పెంచుకొని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అందించే లబ్ధిని వినియోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో నాలుగు వారాలపాటు సూపర్ జిఎస్‌టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని నేటి నుండి మూడు రోజులపాటు అన్నమయ్య షాపింగ్ ఫెస్టివల్‌కు ప్రజలందరూ విచ్చేసి అన్ని కార్యక్రమాలలో పాల్గొనాలని కోరారు.అనంతరం జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు షాపింగ్ ఫెస్టివల్‌కు వచ్చిన ప్రజలను అలరించాయి. కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, ఆర్‌డిఒ శ్రీనివాస్, పీడీ డిఆర్‌డిఎ సత్యనారాయణ, రాయచోటి తహశీల్దార్ నరసింహాకుమార్, వాణిజ్య పన్నుల శాఖ అధికారులు, టూరిజం అధికారి నాగభూషణం, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నూతన జిఎస్‌టి ధరలపై అవగాహన

నిమ్మనపల్లి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జిఎస్‌టి పన్నుల విధానంలో తీసుకు వచ్చిన మార్పులపై ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలని ఎంపిడిఒ రమేష్‌బాబు అన్నారు. శుక్రవారం పట్టణంలోని దుకాణాలలో యజమాను లకు నూతన జిఎస్‌సి సవరణలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడ టానికి, వారి ఆర్థిక స్థితిగతులు అభివృద్ధి చెందడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు జిఎస్‌టి పన్నులలో భారీ స్థాయిలో సవరణలతో పన్ను శాతాన్ని తగ్గిం చడం జరిగిం ద న్నారు. నూతన జిఎస్‌టి 2.0 ద్వారా పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలు ప్రయో జనం పొందనున్నారని పేర్కొన్నారు. వ్యవసాయ, విద్యా, వ్యాపార రంగా నికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సూపర్ జిఎస్‌టి ద్వారా సూపర్ సేవింగ్స్‌తో బహు మతిని అందించడం జరిగిం దన్నారు.మార్కెట్లో కొనుగోలు శక్తి పెరిగితే, ఉద్యోగ వకాశాలు, ప్రజల కుటుంబ ఆర్థిక స్థితిగతులు, రాష్ట్ర ఆర్థిక పురోగతి బలప డుతుందన్నారు. దుకాణ యజమానులు నూతన జిఎస్‌టి ధరల ఆధారంగా మాత్రమే ప్రజలకు వస్తువులను విక్రయించాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గోవిందనాగరాజు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

పరవళ్లు తొక్కుతున్న కుషావతి నది

పొంగిపొర్లుతున్న కుషావతి నది

ప్రజాశక్తి-గాలివీడు

మండల పరిధిలోని కుషావతినది ఆరేళ్ల తర్వాత పొంగిపొర్లు తుండ టంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కుషావతి జలాల ఆధారంగా ఎల్లంపల్లి వద్ద మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టు, పాపాగ్నినది పైన గండి మడుగు వద్ద వెలిగల్లు ప్రాజెక్టును నిర్మించారు. కొండలు, వాగులు, కాలువలో పడిన నీరంతా కుషావతి, పాపాగ్ని నదిలోకి రావడం వల్ల నీరు మిలిత మవుతుంటాయి. కుషా వతికి మరు వ పోవడం ద్వారా నదికి ఇరువైపులా ఉన్న రైతులు నీటిని ఉపయోగించు కొని పంటలు పండించుకునే అవకాశం ఎక్కువగా ఉందని రైతులు చెబుతున్నారు. అటు వెలిగల్లు ప్రాజెక్టు, గాలివీడు పెద్దచెరువులో నీరు సమృద్ధిగా చేరి భూగర్భ జలాలు పెరిగే అవకా శముందని తెలిపారు. ఆరేళ్ల తర్వాత కుషావతి పరవళ్లు తొక్కుతుండటంతో గాలివీడు, ఫకీరెడ్డిగారిపల్లి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వ్యాస రచన పరీక్షలు రాస్తున్న విద్యార్థులు

పోటీ పరీక్షల్లో విద్యార్థి దశ నుంచే రాణించాలి

ప్రజాశక్తి-రామాపురం

పోటీ పరీక్షల్లో విద్యార్థి దశ నుంచే రాణించాలని ఐసిడిఎస్ సూపర్ వైజర్లు అరుణకుమారి, సుజాతరెడ్డి అన్నారు. మండలంలోని ఆదర్శ పాఠశాల, కెబివివి విద్యార్థులకు ప్రపంచ బాలికల దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం మాతా, శిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో వ్యాస రచన పోటీలు, ఇన్ అవుట్ గేమ్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు చిన్నతనం నుంచే పోటీతత్వం అలవర్చుకోవాలని సూచించారు. వ్యాసరచన ఆటల పోటీలలో ప్రథ మ ద్వితీయ స్థానాల్లో సాధించిన వారికి బహుమతులు అందించారు. కార్యక్ర మంలో జిల్లా చిల్డ్రన్ ప్రొడక్షన్ అధికారి వెంకట రవికుమార్, ఆదర్శ పాఠశాల, కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపల్స్ శ్యామలదేవి, పుష్పలత పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి నాయకులు

నకిలీ మద్యంపై తప్పుడు ప్రచారాన్ని సహించం

ప్రజాశక్తి-మదనపల్లె

నకిలీ మద్యంపై వైసిపి తప్పుడు ప్రచారాలు చేస్తే సహించమని టిడిపి నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని బెంగళూరు బస్టాండ్ సమీపంలోని టిడిపి కార్యాయలంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే షాజహాన్ భాషా ఆదేశాల మేరకు పార్టీ ప్రతిష్టను దెబ్బతీసే విధంగా కొందరు వైసిపి నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. చౌకబారు మాటలు మాట్లాడితే వైసిపి నాయకులకు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. టిడిపి నేతలు మాట్లాడుతూ, మదనపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, అభివృద్ధి జరుగుతుండటాన్ని జీర్ణించు కోలేక కొందరు వైసిపి నాయకులు తప్పుడు ఆరోపణలకు దిగుతున్నారు. తమ పాలనలో అభివృద్ధి చేయలేకపోయి, ఇప్పుడు షాజహాన్ భాషా చేస్తున్న అభివృద్ధి పనులపై అసూయతో మాట్లాడుతున్నారని తెలిపారు. సమావేశంలో టిడిపి నాయకులు జంగాల వెంకటరమణ, స్నో డ్రాప్స్ శీను, బాలుస్వామి, మోడెం సిద్ధప్ప, నవీన్ చౌదరి, పాల్గొన్నారు.

రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి : ఎంపీ

ప్రజాశక్తి - వేముల : మండల కేంద్రంలోని స్థానిక సిద్ధంరెడ్డిపల్లి సమీపంలోని విజయవాడ - బెంగళూరు వెళ్లే గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేకు భూములు కోల్పోయిన రైతులు తమ సమస్యలపై ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో శుక్రవారం గ్రీన్ ఫీల్డ్ హైవే దగ్గరికి వెళ్లి పరిశీలించారు. ఎంపీ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడుతూ నేషనల్ హైవేకు సంబంధించిన అధికారులతో, రోడ్డు నిర్మిస్తున్న సంస్థతో కలిపి ఆయా ప్రాంతాలను పరిశీలించి రైతులు తెలిపిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ నాగేల్ల సాంబశివరెడ్డి, జడ్‌పిటిసి కోకటం వెంకట బయపురెడ్డి, నంద్యాల హేమాద్రిరెడ్డి, మండల పరిశీలకుడు లింగాల రామలింగారెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు, రైతులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

ప్రమాదవశాత్తూ చెరువులో పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

మండల పరిధిలోని శిబ్యాల గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. ఇదే గ్రామానికి చెందిన పఠాన్ మున్నా (42) అనే వ్యక్తి శిబ్యాల కస్పాలోని చెరువు వద్దకు పశువులను తోలుకొని మేతకు వెళ్లాడు. గురువారం తన భర్త ఇంటికి రాకపోవడంతో తన భార్య రాయచోటి అర్బన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మలవిసర్జనకు వెళ్లి ప్రమాదవశాత్తు ఈత రాక చెరువులో పడి మృత్యువాత పడి ఉండవచ్చని కుటుంబ సభ్యులు తెలిపారు. సమాచారం అందుకున్న అర్బన్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని వెలికి తీశారు.

ఝరికోనలో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-కలకడ

ఝరికోనలో గుర్తు తెలియని మృతదేహాన్ని గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. పశు కాపరులు జరికోనలో గుర్తు తెలియని మగ వ్యక్తి పడి మృతి చెంది ఉన్నట్లు గుర్తించి కలకడ, కెవిపల్లి పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. మృతుడికి సుమారు 45 సంవత్సరాల వయసు కలిగి ఉంటుందని తెలిపారు. కెవిపల్లి ఎస్ఐ చిన్నరెడ్డప్ప ఆధ్వర్యంలో కలకడ, కె.విపల్లి పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. గత ఐదు, ఆరు రోజుల క్రితం మృతి చెంది ఉంచడవచ్చని తెలిపారు. మృతుడు ఇక్కడ ఎందుకు వచ్చారు, ఎక్కడి నుంచి వచ్చారో అనే విషయాలపై ఆరా తీస్తున్నట్లు తెలిపారు. ఇతని వంటిపై షర్ట్ మాత్రమే ఉందన్నారు. మరిన్ని వివరాలు పోలీసుల దర్యాప్తులో తెలియరావచ్చని పేర్కొన్నారు. మృతుడి ఆచూకీ తెలిసినవారు కలకడ సిఐ నెంబర్ 8712626239, ఎస్ఐ నెంబర్ 9440900713 నెంబర్లకు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వగలరని తెలిపారు. కెవిపల్లి ఎస్ఐతో పాటు పోలీసులు హెడ్ కానిస్టేబుల్ హరిబాబు, రమేష్‌కుమార్, ఎస్‌బి కానిస్టేబుల్ అలీ, విజయ్ కమల్, సుబ్బయ్య ఉన్నట్లు తెలిపారు.